# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 125 | వరంగల్ | ఆదివారం, 25 జనవరి 2026 | పేజీలు : 03




# కాయలు సరే.. ఆకు లేవీ!

## ఆకట్టుకునే రీతిలో కలెక్టరేట్ ఎదురుగా ఓ చెట్టు

*కలెక్టరేట్ కు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వస్తుంటారు. అధికారులు, సిబ్బంది కూడా విధుల్లో భాగంగా ప్రతిరోజు హాజరవుతుంటారు. అయితే కలెక్టరేట్ ముఖద్వారం ఎదురుగా ఓ చెట్టుకు ఆకులు లేవు, కానీ కాయలు మాత్రం నిండుగా ఉన్నాయి. కొందరు ప్రజలు ఈ చెట్టును చూసి భలే ఉందంటూ గుసగుసలాడుతున్నారు. ఈ క్రమంలో పాలకుర్తి వాణి ప్రత్యేక ప్రతినిధి ఆ చెట్టును కెమెరాలో బంధించారు.* - పాలకుర్తి వాణి, జనగామ




## బీఆర్ఎస్ హయాంలో

# రాష్ట్రం అప్పుల పాలు

- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

3



2లో

## అన్ని రంగాల్లో ముందుండేది

# ఆడపిల్లలే : కడియం



## కేసీఆర్ చొరవతోనే


# నీళ్లొచ్చాయ్

- స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

3

# అన్ని రంగాల్లో ముందుండేది ఆడపిల్లలే

## కడియం శ్రీహరి




**పాలకుర్తి వాణి,హనుమకొండ** ఆడపిల్లలు ఆత్మ విశ్వాసంతో ఉండాలని, ఆకాశమే హద్దుగా ఎదగాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం గొల్లకిష్టంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి కోటి 28 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆడపిల్లలు మగ పిల్లల కంటే ఏమాత్రం తక్కువ కాదని, ఏ రంగంలో చూసిన అగ్ర భాగం ఆడపిల్లలదే ఉందని తెలిపారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అనడానికి ఉదాహరణ మన కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. అతిచిన్న వయసులో ఐఏఎస్ సాధించి మన జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో గిరి రాజ్ గౌడ్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సృజన, తహసీల్దార్ కొమి , ఎంపిడివో లక్ష్మీ ప్రసన్న, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఇతర సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# తపాలా సేవలను వినియోగించుకోవాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** తపాలా శాఖ ద్వారా అందించే వివిధ రకాల పొదుపు , బీమా పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జనగామ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రవి కోరారు. శనివారం పాలకుర్తి మండలం గూడూరుగ్రామం నందు స్థానిక సర్పంచ్ మాచర్ల స్వరూప అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (DCDP)లో మాట్లాడారు. మహిళలకు, చిన్న పిల్లలకు, అన్ని వర్గాల పౌరులకు తపాలా శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు, బీమా పథకాలు మరియు ఐపిపిబి బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు, స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ స్రవంతి, మెయిల్ ఓవర్సీర్లు మాచర్ల శ్రీనివాసులు, చీమలపాటి భాస్కర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, గ్రామ ప్రజలు, పోస్టల్ ఖాతాదారులు పాల్గొన్నారు.



## పులి ప్రభాకర్ గౌడ్‌ను పరామర్శించిన

# గౌడ సంఘం నాయకులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : గౌడ జనహక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు, పాలకుర్తి మండలం ఇరవెన్ను గ్రామానికి చెందిన పులి ప్రభాకర్ గౌడ్ గత నాలుగు నెలలుగా అనారోగ్యంతో ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకుని కిడ్నీల సమస్యతో డయాలసిస్ తో ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్నారు. వారి స్వగ్రామంలో వారి ఇంటి వద్ద సంఘం నాయకులు వెళ్లి పరామర్శించారు.ఓ బి సి సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, జిల్లా సలహాదారులు, కళ్లెం పరుశురాములు గౌడ్ ఉన్నారు.

# సమాజసేవే అమ్మ ట్రస్ట్ లక్ష్యం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామానికి చెందిన అంగడి యాదగిరి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులుపరామర్శించారు. అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ,కూరగాయలు నిత్యావసరాలు అదే చేశారు. శ్రీ మాతా మెడికల్ షాప్ అధినేత పబ్బ సంతోష్ జన్మదిన సందర్భంగా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, వేల్పుల దేవరాజ్ ప్రశాంత్ సోమాజి మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నరు.





# మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్** మహిళలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండల అధ్యక్షురాలు తాటికాయల అజీమా అన్నారు.శనివారం పాలకుర్తి మండలం కేంద్రంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస్య విగ్రహం ఎదుట మహాసభల కరపత్రం ఐద్వా, సిఐటియు రైతు సంఘం, రజక వృత్తిదాల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు అఖిలభారత 14వ మహాసభలు హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సభకు దేశం నలుమూలల నుండి మహిళా ప్రతినిధులు హాజరై మహిళా సమస్యలపై చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. మహిళల హక్కులే మానవ హక్కులను మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటించడంకోసం మహిళలు సన్నద్ధం కావాలని అందుకోసం సంఘటిత పోరాటాలే శరణ్యమని అన్నారు. ఈనెల 25న హైదరాబాదులో భారీ బహిరంగ సభకు జాతీయ నాయకులు హాజరవుతున్నారని మహిళలు వేలాదిగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, సిఐటియు జిల్లా నాయకులు గుండబోయిన రాజు, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్, కొంత మహేష్, చెరుకు అమరేశ్వరి, చెరిపెల్లి సోమక్క, మరిణిస, చెరుపల్లి రామక్క పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి వాణి,తరిగొప్పుల** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలివేరు లింగం డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి మంత్రివర్యులు సీతక్క వచ్చి ప్రారంభోత్సవం ముందు కొబ్బరికాయలు కొట్టే వద్ద గొడవలు మరియు అల్లరి సృష్టించింది,కాంగ్రెస్ వాళ్లు అని పేర్కొన్నారు. కొంతమంది కార్యకర్తలకు మద్యం సేవించి తర్వాత తీసుకువచ్చి నానా హంగామా చేస్తూ పల్లా గోబ్యాక్ అనడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో నిరుపేద ప్రజలకు ఉచితంగా ఎన్ని లక్షలైనా ఆరోగ్యం కోసం తన ఆస్పత్రిలో సేవలందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే,అభివృద్ధి ప్రాధాత అయిన పల్లాపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ భూక్య జుమ్లాల్ నాయక్, తాళ్లపల్లి పోషయ్య, పొగాకుల రవి, అంకం రాజారాం, మంచినీళ్ళ raju, భూక్య ధనుష్, జైపాల్, పాండ్యాల రమేష్, ఏదునూరి నరసింహులు, నేతుల సత్తయ్య, చిలివేరు సతీశ్, సురేందర్ గౌడ్, సక్రు నాయక్, రాంప్రసాద్త పాల్గొన్నారు.



## పాలకుర్తి నుండి మేడారంకు

# బస్ సౌకర్యం కల్పించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యం కోసం పాలకుర్తి బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక ఆర్టిసి బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. పాలకుర్తి పుణ్యక్షేత్రం తోపాటు ఈ ప్రాంతం చారిత్రిక ప్రాంతం. ఇక్కడినుండి పుణ్యక్షేత్రాలకు నిత్యం భక్తులు తరలివెళ్లి దైవ దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలి వెళ్తారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారంలో నిర్వహించే సమ్మక్క సారల జాతరకు ఈ ప్రాంతం నుండి భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్తారు. బీద పేద మధ్యతరగతి కుటుంబాల భక్తులు ప్రైవేటు వాహనాలలో వెళ్లాలంటే ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ ఉన్నంత అధికారులు చొరవ తీసుకొని పాలకుర్తి నుంచి మేడారం వరకు ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 26న బతుకమ్మ కుంటలో వీక్ ఎండ్ ప్రోగ్రాం

- ప్రముఖ గాయకుడు రాం మిర్యాలచే ఆట, పాట
- అనుమతి కోరిన సంస్థ ప్రతినిధులు
- ముందుకు వచ్చినందుకు సంస్థ ప్రతినిధులను అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా




**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి జరిగిన బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయ కుడితో ఈ నెల 26న సాంస్కృతిక కార్యక్ర మాలు జరగనున్నాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నిర్వీ శికర, ఏరో విల్లాస్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ని గతంలో కలిసిన సందర్భంలో జనగాం పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుక వచ్చేందుకు బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయడం జరుగుతుందని అక్కడ ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా గడిపేలా ఏవైనా కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన సంస్థ యాజమానులు బతుకమ్మ కుంట ప్రారంభం అయిన నేపథ్యంలో ఈ నెల 26న ప్రముఖ గాయకుడు రాం మిరియాలచే కన్సర్ట్ ఏర్పాటు చేయాలనీ సంకల్పించినట్టు దీనికి అవసరమగు అనుమతులు ఇప్పించాలని, అలాగే ముఖ్య అతిధిగా రావాలని శనివారం కలెక్టర్ని క్యాంపు ఆఫీస్లో కలిసి సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎంటర్టైన్మెంట్ అందించేందుకు ముందుకు వచ్చినందుకు వారిని అభినందిస్తు తప్పకుండ ప్రోగ్రాంకు వస్తామని ప్రజలు కూడా ఈ ప్రోగ్రాంలో పాల్గొనాలని 5.30కలెక్టర్ తెలిపారు. ఇలాగే బతుకమ్మ కుంటలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించెందుకు పలు సంస్థలు ముందుకు రావాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ఈ నెల 26న సాయంత్రం 6 గంటలకు బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయకుడు రాం మిరియాలచే జరిగే ప్రోగ్రాంకి పట్టణ ప్రజలు ఉచితంగా రావచ్చని, ఎలాంటి ఎంట్రీ ఫీ లేదని, పట్టణ ప్రజలు సాయంత్రం 5.30 గంటల వరకు చేరుకోవాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.





# బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పుల పాలు

**రాష్ట్ర క్రీడ శాఖల మంత్రి శ్రీహరి**

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ,తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా ప్రభుత్వ చీఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి,డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ లతో కలిసి వారు మాట్లాడారు. గత ప్రభుత్వ పదేళ్ల అహంకారాన్ని పది రోజుల్లో దించిన ఘనత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి,ప్రజలదని,ప్రజా ప్రభుత్వానికి మరింత బలం పెరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లే పార్టీలో కూడా ఉంటాయని,వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగామని, మీరు కూడా ఈ స్థాయి నుంచి ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చు అని తెలిపారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు.నెలనెలకు అప్పులు కట్టడమే సరిపోతుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు కూడా అపాయింట్మెంట్ దొరకకపోయేదని,ఇప్పుడు సామాన్యులకు కూడా సీఎం అప్పాయింట్మెంట్ దొరుకుతుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి కృషి చేస్తామని,మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలన్నారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి వినతిపత్రం అందించారు.దీంతో మంత్రి స్పందించి మినీ స్టేడియం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు.మంత్రి స్పందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ చొరవతోనే స్టేషన్ ఘనపూర్‌కు నీళ్లు

- మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ చొరవతోనే స్టేషన్ ఘన్పూర్ కు నీళ్లు వచ్చాయని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరుగు వేళ స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు ఎర్రబెల్లి దయాకర్ రావు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉందంటే దానికి కారణం కేసీఆర్,స్టేషన్ ఘనపూర్ ని మున్సిపాలిటీ చేసి అభివృద్ధి చేసిన మహానీయుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కాలంలో ప్రజలకు చేసింది ఏమీ చేసింది లేదు. ప్రజలు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్తాము అని బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. ఈ మున్సిపాలిటీలో ఉన్న 18 వార్డులకు 18 బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలి.దానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా, మండలం, గ్రామ నాయకులు ఉన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341